# 18

# నశింపజేయబడని వ్యక్తి

## (2 రాజులు 11:1-13:25)

యిప్పుడు ఎలీషా శేష జీవితంలోకి అడుగుపెడుతున్నాం. 2 రాజులు 11 అధ్యాయంలో అతల్యా యూదా సింహాసనాన్ని ఆక్రమించుకోవడం తర్వాత యోవాషు చట్ట ప్రకారం రాజుగా పట్టాభిషేకం చేయబడుట. యోవాషు యెరూషలేము దేవాలయాన్ని పునరుద్ధరించడం. 12వ అధ్యాయంలో చూస్తాం మరలా 2 రాజులు 13వ అధ్యాయంలో ఉత్తర ఇశ్రాయేలు రాజ్యంలో ఎలీషా తన శేష సేవా కార్యక్రమాన్ని పట్టుదలతో చేస్తున్నాడు. యెహూ మరణించగా అతని కుమారుడు యెహోయాహాజు ఇశ్రాయేలు రాజుగా కిరీటాన్ని పొందియున్నాడు (13:1; 10:35 చూడు). పదునైదు సంవత్సరములు పరిపాలించిన తర్వాత మరణించినాడు. తర్వాత అతనికి మారుగా అతని కుమారుడు యెహోయాషు (యోవాషు)[1] రాజైనాడు (13:9), పదహారు సంవత్సరాలు పరిపాలించాడు. మరియు "యెహోవా దృష్టికి చెడుతనము జరిగించెను" (13:11). ఆ దశాబ్దికాలంలో ఎలీషాను గురించిన ప్రస్తావనే లేదు. ఎలావున్నా "ఆ దైవజనునికి అనేక కష్టాలు ఎదురయ్యాయి" అనుకుంటాను. అంతేగాని వదలీ విరమణ చేయలేదు గాని ఎలాగైనా తన సేవను కొనసాగించినాడు. దీన్ని నేను రెండు విధాలుగా వివరించాలి అనుకుంటున్నాను:

- మనం గతంలో చదివిన పాఠాల ద్వారా ఎలీషా స్వభావమేంటో తెలుసుకున్నాం. అంటే అతడు అంత సులువుగా దేన్నయినా విరమించుకునేవాడు కాదు.
- ఎలీషా జీవితంలో తుది ఘట్టంలోకి వచ్చినప్పుడు యోవాషు యిలా అన్నాడు, "నా తండ్రీ, నా తండ్రీ, ఇశ్రాయేలువారికి రథమును రౌతులును నీవే" (13:14సి). ఈ మాటల ద్వారా ఎలీషా ఒక ఆత్మీయ సలహాదారుడుగా ఆ దేశంలో తన పరిచర్యను కొనసాగిస్తున్నాడనియు ("తండ్రి" అనే మాట) ఆ తర్వాత అతడు వారి క్షేమం రక్షణకోసం దేవుని యొక్క ప్రతినిధియని ("ఇశ్రాయేలు యొక్క రథములును గుఱ్ఱపు రౌతులును").

ఎలాగైనా గొప్ప గొప్ప జీవితాలు ఎనాటికైనా అంతరించి పోవాల్సిందే (హెబ్రీయులకు 9:27ఎ). ఈ పాఠంలో, ప్రవక్త జీవిత అస్తమయాన్ని తిలకిస్తున్నాం. అది వీక్షించుటకు ఎంతవేడుకైన అస్తమయమోగదా![2] అందుకే ఈ చివరి పాఠాన్ని "నశింపజేయబడని వ్యక్తి" అని నామకరణం చేస్తున్నాను.

### మరణిస్తున్నప్పటికీ అతడు ప్రవచించే దైవ జనుడే (13:14-19)

ఈ కథ ప్రారంభమయ్యేసరికి ఎలీషా, "మరణకరమైన రోగముచేత పీడితుడై యుండెను" (14ఎ). అప్పటికతడు ఎనబై లేక తొంబై ఏండ్ల వయసు వాడైయుంటాడు.[3]

బహుశ ఆ వృద్ధాప్యంలో అనేకులు సహజంగా ఎదుర్కొనే అనారోగ్యంలాంటిదే అతనికి సంభవించియుండవచ్చు.

"ఇశ్రాయేలు రాజైన యెహోయాషు" ఎంతో బాధ్యతతో ఎలీషాను దర్శించడానికి "దిగివచ్చాడు" (14బి వచనం). ఎలీషా ఎక్కడున్నాడో మనకు తెలియదు, బహుశ అతనున్నది సమరయకు కొంత దూరంలో ఉండియుండవచ్చు. చట్ట ప్రకారం చూచినట్టయితే రాజు ప్రజల దగ్గరకు రాడుగాని ప్రజలే రాజుదగ్గరకు వెళ్ళవలెను. యెహోయాషు ఎలీషాను చూడ్డానికి అంత దూరాన్నుండి వచ్చాడంటే ప్రవక్త పట్ల అతనికున్న అభిమానమెంతో గుర్తించవచ్చు.

యెహోయాషు ఎలీషా యొక్క పడకవద్ద నిలబడి ఎంతగానో "రోదించాడు" యిలా అన్నాడు, ""నా తండ్రీ, నా తండ్రీ, ఇశ్రాయేలువారికి రథమును రౌతులును నీవే" (14సి వచనం). ఎలీయా భూమిపైనుండి ఎత్తబడినప్పుడు ఎలీషా అన్న మాటలు ప్రతిధ్వనిస్తున్నాయి (2:12). ఈ మాటలు ఏ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయంటే, ఏలీయావలె ఎలీషాకూడ ఆ దేశంలో అధికారం కలిగియున్నాడని, ఎలాగైతేనేం ఏలియావలె ఎలీషా మాత్రం తన తదనంతరం వ్యక్తిని లేకుండానేవున్నాడు, రాజు మాటలలో "ఇప్పుడు మనం ఏమి చేయాలి?" అనే ప్రశ్న యిమిడియుంది.

ఎలీషా తన శక్తివుడికిపోవడం గమనిస్తున్న రాజుకు ఒక అభయాన్నిస్తున్నాడు, అదేమంటే: తన మరణానంతరం "దేవుడు ఆ ప్రజలతో వుండకుండావుండబోడన్న" అభయం అది. దీనికి సూచనప్రాయంగా ఒక కార్యాన్ని చేసికూడ చూపించినాడు (ప్రవక్తలు తరుచుగా చేసేది యిదే; అపొస్తలుల కార్యములు 21:10, 11 చూడు). అతడు రాజుతో యిలా చెప్పాడు, "నీవు వింటిని బాణమును తీసికోమనెను" (2 రాజులు 13:15ఎ). సాయుధులైనవారు రాజుతో కలిసి వచ్చివుంటారు. బహుశ వాళ్ళతో ఒకరివద్దనుండి యెహోయాషు "విల్లును బాణాన్ని తీసుకొనియుంటాడు" (15బి వచనం).

యెహోయాషుతో ఎలీషా యిలా అన్నాడు, "నీ చెయ్యి వింటిమీద ఉంచుమనెను" (16ఎ వచనం). యింకో రీతిగా చెప్పాలంటే, "విల్లు ఎక్కుపెట్టి కొట్టడానికి మంచి గమ్యం చూచుకో." ఎప్పుడైతే రాజు విల్లుచేతబట్టినాడో, "ఎలీషా తన చేతులను రాజు చేతులమీద వేసి" (16బి వచనం). ఇది చేయడంలో తన వృద్ధాప్యంవల్ల ప్రవక్త కొంత యిబ్బందిపడి నాడా (కాళ్ళు వంగినస్థితి) లేదా రాజే స్వయంగా ఎలీషాయొక్క పడక ప్రక్కనే మోకరించి, ప్రవక్త తన వృద్ధాప్యం అనుభవాల హస్తాలను తన హస్తాలపై ఉంచునట్లు చేసుకున్నాడా? యిది ఎలా జరిగిందో నాకు తెలియదు – కాని నా ఊహేమిటంటే యోహోవా యొక్క సహాయంలేకుండ యెహోయాషు తన శత్రువులను పారదోలలేడని. కొంతకాలం తర్వాత యూదునికి యిలా చెప్పబడింది, "శక్తిచేతనైనను బలముచేతనైననుకాక నా ఆత్మచేతనే ఇది జరుగునని సైన్యములకు అధిపతియగు **యెహోవా** సెలవిచ్చెను" (జెకర్యా 4:6).

తన దగ్గరున్న వాళ్ళకు ఏదో చెబుతూ ఎలీషా యిలా సంజ్ఞలు చేశాడు, "తూర్పువైపునున్న కిటకీలను విప్పమని చెప్పెను" (2 రాజులు 13:17ఎ). "తూర్పు దిశగా" యిక్కడ తూర్పువైపున కంటె హజాయేలు ఇశ్రాయేలీయులనొద్ద తీసుకున్న యొర్దాను తూర్పు ప్రాంతం అయుండవచ్చు (10:32, 33). కిటికీ రెక్కలు తెరువబడినప్పుడు ఎలీషా ఆ రాజుకు ఆజ్ఞాపించాడు, "బాణము వేయమని!" చెప్పగా "బాణము వేసెను" (13:17బి).

అప్పుడు ప్రవక్త చెప్పినాడు, "ఇది **యెహోవా** రక్షణ బాణము; సిరియనులు చేతిలోనుండి

మిమ్మును రక్షించు బాణము, సిరియనులు నాశనముగునట్లు నీవు ఆఫెకులో వారిని హతము చేయుదువని చెప్పెను" (17సి వచనం). రాజుకు ధైర్యంగా అందిన వర్తమానం రెండు విధాలుగా ఉంది: మొదటిగా అతడు శత్రువుపై దండెత్తడానికి వుండాలి, అంటే ఒక బాణం గనుక దూసుకుపోయినట్లు దూసుకుపోవాలి (యెహోషువ 8:18తో పోల్చి చూడు). రెండవదిగా అతడు అలా చేయగల్గితే, ప్రభువు అతనికి విజయాన్ని అనుగ్రహిస్తాడు. ఆఫెకులో జరిగిన విషయం ఎంతో స్పష్టంగా విశదీకరింపబడింది. ఆఫెకు గలిలయకు కొన్నిమైళ్ళ తూర్పుగా యున్నది, అంటే సమరయనుండి దమస్కునకు వెళ్ళే మార్గంలోవున్నది (*ఎలీషా దినాల్లోని ఇశ్రాయేలుకు చుట్టు ప్రక్కల ప్రాంతాల్లోవున్న దేశాల పటాన్ని* చూడు). అరవై సంవత్సరాల లేక యింకా ముందో అహాబు ఆరాము మీద గొప్ప జయాన్ని ఆఫెకునొద్ద సాధించాడు (1 రాజులు 20:26–30).

దేవుడు విజయాన్ని మనకు వాగ్దానంలా యిస్తాడు – కాని దేవుని వాగ్దానాలు కొన్ని షరతులపై ఆధారపడివుంటాయి. చెప్పినా చెప్పకపోయినా అది గ్రహింపునకు తగినది. "బాణాలు తీసుకో" అని ఎలీషా రాజుకు చెప్పాడు (2 రాజులు 13:18ఎ). ఈ బాణాలు అప్పటికే ఒరలోవుండివుంటాయి. తర్వాత రాజుతో ఎలీషా యిలా అన్నాడు, "నేలను కొట్టుమనెను" (18బి వచనం).[5]

ఈ సూచనలకు రాజు భయపడ్డాడా? అతడు బాణాలు తీలుకొని మూడుసార్లు నేలను కొట్టి ఆపివేశాడు (18సి వచనం). "మూడు సార్లు" కొట్టి ఆపినవెంటనే దైవజనుడు ఎంతో కోపపడి యిలా అన్నాడు, "అందునిమిత్తము దైవజనుడు అతనిమీద కోపగించి – నీవు అయిదు మారులైన ఆరుమారులైన కొట్టిన యెడల సిరియనులు నాశనమగువరకు నీవు వారిని హతము చేసియుందువు; అయితే ఇప్పుడు ముమ్మారు మాత్రమే సిరియనులను ఓడించెదవని చెప్పెను" (19 వచనం).[6]

మనం అనుకోవచ్చు, "ఆ అది ఏమంతా బాగో లేదు. ఎన్ని సార్లు నేలమీద కొట్టాలో అని ఎలీషా చెప్పలేదు. కొట్టు అని మాత్రమే అతడు చెప్పినాడు, అతడు చెప్పినట్టే రాజు చేశాడు. ఎలీషా అతని పై కోపపడడానికి గాని, నిందించడానికిగాని ఎలాంటి ఆస్కారం లేదు." వాస్తవానికి, రాజు చేయవలసినదేమంటే ప్రవక్త ఆగు ఆగు అని చెప్పేవరకు నేలను కొడుతునే యుండవలసివున్నది. "యిక్కడ బాణాలు పూర్తి గమ్య మార్గం" అనేది ఏమంత ప్రముఖ్యంకాదు అని యెహోయాషు ఆలోచించాడా లేక తనకు ఆరాముమీద విజయం లభిస్తుందా లేదా అనేదా అతనికి ముఖ్యం? అతడు అలసిపోయాడా, లేక "ఈ ముసలాయినతో ఆటలాడుకుంటున్నాడా"? లేదా వాళ్ళందరి ముందు ఈ "అవివేకపు పనిచేయడానికి" ముభావంగా ప్రవర్తిస్తున్నాడా? యెహోయాషు హృదయం మనకు తెలియదు కాని దేవునికి తెలుసు. రాజుయొక్క విజయాలను ఏ విషయాలు వమ్ము చేశాయి? కేవలం అతని కొద్దిపాటి విశ్వాసం, ఆసక్తిలేనితనం, చివరకు కొనసాగించలేని తత్వం యీ మూడు విషయాలే.

ఈ సంఘటనద్వారా అనేక పాఠాలు నేర్చుకోవచ్చు, అంటే దేన్నయినా అతి సంక్షిప్తంగా ఎంత అపాయం పొంచివున్నదోనన్న సంగతిని యిక్కడ నేనొక విషయాన్ని నొక్కివక్కాణించాను. ఎలీషా తన మరణపడకలో ఉన్నప్పటికి అతడొక శక్తివంతమైన దేవుని ప్రవక్త. యెహోయాషు ఆరాము పై మూడు విజయాలు సాధిస్తాడు (19 వచనం) అని చెప్పాడు, ఆరు వచనాల తరువాత మనం యిలా చదువుతాం, "యెహోయాషు అతని [ఆరాము రాజును] ముమ్మారు

జయించి ఇశ్రాయేలు పట్టణములను వశపరచుకొనెను" (25బి వచనం).

## మరణించినా, అతనొక శక్తివంతమైన దైవ జనుడే (13:20, 21)

యెహోయాషు అతణ్ణి దర్శించిన కొన్ని దినాలకు, "ఎలీషా మరణించాడు" (20ఎ వచనం). ఏలీయాయైతే సుడిగాలిలో పైకెత్తబడినాడు గాని ఎలీషా పరమునకెత్తబడడంలో కనులకు కనబడే ఏ నాటకీయ రీతి విధానం జరగలేదు. అతడు అందరిలాగే సహజమైన మరణం చెందాడు (హెబ్రీయులకు 9:27ఎ చూడు). అతని మరణానంతరం "అతణ్ణి సమాధి చేశారు" (2 రాజులు 13:20బి). అతని అంత్య క్రియల సమయంలో అతని దేహాన్ని మంచి బట్టలో చుట్టి సుగంధ ద్రవ్యాలు పూయడం జరిగింది. CJB అన్న ప్రచురణ ఏం చెబుతుందంటే, "వారు అతణ్ణి ఒక సమాధుల గుహలో పెట్టినారు" అని. "జోసీఫస్ అనే గ్రంథకర్త ... , అతని అంత్య క్రియలు ఎంతో ఘంబీరంగా జరిగాయి అంటున్నాడు."[7]

ఎలీషా మరణ దినాల్లో ఇశ్రాయేలు దోచుకునే దుర్మార్గుల బెడద ఎంతగానోవున్నది. "ఆ సమయంలో మోయాబీయుల గుంపు ఆ సంవత్సరంలోని వసంత కాల సమయంలో ఆ దేశము మీదికి దండెత్తారు" (20సి వచనం). అంతేగాక ఆరామీయుల గుంపులు ఇశ్రాయేలును తరచుగా విసికించారు (5:2). కాబట్టి ఇశ్రాయేలీయులు ఈ మోయాబు దోపిడిగాళ్ళ దెబ్బకు తట్టుకోవలసి వస్తుంది.[8]

ఒక రోజు భూస్థాపన సమయంలో, దుఃఖిస్తున్నావు అల్లంతదూరాన మోయాబీయుల గుంపు వారిమీదికి రావడం చూచారు (13:21ఎ). ప్రాణభయంతో పారిపోడానికి సంసిద్ధులైనారు. ఆ భూస్తాపన కార్యక్రమాన్ని అర్ధాంతరంగా వదిలి వెళ్ళాల్సివస్తుంది, యిక శవాన్ని అక్కడనేవదలివెళ్ళాల్సివచ్చింది, ఎందుచేతనంటే ఆ పనివారికి ఎంతో జాప్యాన్ని కలిగిస్తుంది. కాని ఆ దేహాన్ని అక్కడ వదిలివెళ్ళడం వారికిష్టంలేదు. మోయాబీయులు దాన్ని విచ్ఛిన్నం చేస్తారు. అందుచేత ఏలాంటి లాంచనాలు లేకుండ త్వరత్వరగా ఆ దేహాన్ని గుహలో ఉంచి (13:21ఎ), దగ్గరలోవున్న సమాధి గుహ మీది రాతిని దానికడ్డంగా దొర్లించి తమ ప్రాణాలు కాపాడుకోడం కోసం అక్కడుండి పారిపోయారు.[9]

అది అలా సంభవించినప్పుడు, ఆ ప్రక్కనున్న సమాధి గుహ ఎలీషాకు చెందినది. "ఆ దేహం ఎలీషా ఎముకలకు తగిలిందో లేదో వెంటనే ఆ శవం బ్రతికి అతడు తన పాదాలమీద లేచి నిలువబడినాడు" (21బి వచనం).[10] ఈ సందర్భంలో అతని దేహాన్ని తీసుకొనిపోడానికి వచ్చిన అతని స్నేహితలకు కలిగిన ఆశ్చర్యమెంత గొప్పగావుందో నేను ఊహించుకోలేకపోతున్నాను ఎందుకో? పాత నిబంధనలో మరణించినవాడు తిరిగి లేవడం అనే సంఘటనలు మూడు చోట్ల కనిపిస్తాయి. దీంట్లో రెండు ఎలీషాకు వర్తిస్తాయి. దీంట్లో ఒకటి అతని మరణించిన తర్వాత సంభవించింది సుమా! "యూదులు ఈ అద్భుతాన్ని ఎలీషా మహిమకు గొప్ప అద్భుతంగా ఆపాదిస్తారు."[11]

తర్వాత ఈ సంఘటన ద్వారా అనేక విషయాలు వెలుగులోకి వస్తాయి, అనేక రీతులుగా వర్తిస్తాయి. ఈ విషయం మన పాఠ్యభాగంలో చేర్చబడడంలో గొప్ప ఉద్దేశమున్నది, ఎందుకంటే ఒక విషయాన్ని దృడం చేయడానికి: ప్రవక్త మరణించినా అతడు సేవించిన దేవుడు మాత్రం మరణించలేదు. ఈ విధంగా ఎలీషా ద్వారా, విజయానికి యివ్వబడిన వాగ్దానం నమ్మశక్యమైనది. ఎలావున్నా మరో సత్యాన్ని నొక్కిచెప్పాలనుకుంటున్నాను: ఒక

వ్యక్తి గనుక మంచిని చేస్తే అది ఈలోకం యాత్రతోనే అంతంకాదు. దైవిక వ్యక్తి యొక్క ప్రభావము అతని మరణానంతరము కూడ నిలిచి కొనసాగుతుంది.

నీ మరణానంతరం నీ ఎముకలు ఏ శవానికైనా తగిలి దాన్ని బ్రతికించదు; కాని నీ జీవితం దేవునికి అంకితమైయున్నట్టయితే నీవు పలికిన మాటలు అనేక హృదయాలను తాకుతాయి. నీవు జీవించిన జీవిత గుర్తింపులు జ్ఞాపకాలు అనేక జీవితాలను స్పర్శిస్తాయి. నీ యొక్క దైవిక సంబంధమైన మార్గ దర్శకత్వం నీవు తెలిసిన వ్యక్తులను స్పర్శిస్తాయి. వారిలో ఆత్మీయ జీవం ఆపాదించబడుతుంది. హేబేలు గురించి చెప్పబడినది నిన్ను గురించి కూడ చెప్పబడుతుంది, "అతడు మృతిపొందియు విశ్వాసముద్వారా మాటలాడుచున్నాడు" (హెబ్రీయులకు 11:4).

## ముగింపు

రాల్ఫ్ వెర్‌డే ఎమర్సన్ అనే అతడు యిలా అంటున్నాడు, "ఒక దేశం యొక్క నాగరికత, సంస్కృతి ఆ దేశం వెలికి తీస్తున్న వ్యక్తులమీద ఆధారపడియుంటుంది."[12] జార్జి ట్రూవెట్ అనే ప్రముఖుడు యిలా అంటున్నాడు, "నడవడి మంచి లక్షనాలు ఒక దేశం యొక్క నియమాలు, ప్రధాన లక్షణాలు కానట్టయితే, ఆ దేశం ఎంత నాగరికతలో గాని, వాణిజ్యంలో గాని యిహలోక వస్తు సముదాయాల్లో గాని ఎంత ప్రగతి సాధించినా అదంతా ఒట్టి వృధా అని ప్రకటిస్తుంది."[13] ఉత్తర ఇశ్రాయేలులో నడవడికి సంబంధించిన నియమ నిబంధనలు ఎంతో కొరవడినాయి, కాని దేవుడు తనకోసం ఒక వ్యక్తిని ఎన్నుకున్నాడు తన ఉద్దేశాన్ని సఫలం చేసుకున్నాడు. ఎంతో క్లిష్టపరిస్థితుల్లో కష్ట సమయాల్లో మనం జీవిస్తున్నాము – ఈ రోజుల్లో ఎలీషాలాంటి నడవడి, జీవిత విధానంగల పురుషులు, స్త్రీలు యువతీయువకులు యింకా మనకు కావాలి. డేల్ హార్ట్‌మాన్ యిలా అంటున్నాడు: "మనకు అసాధారణమైన నడవడికనుగల సాధారణ వ్యక్తులు ఈ రోజున కావాలి."[14] ఈ రోజున నీవు ఎక్కడున్నప్పటికి దేవుడు ఆధారపడగల పురుషునిగా, స్త్రీగా జీవించడానికి ఈ రోజే నిశ్చయించుకో. పరిశుద్ధ జీవితానికి కంకణం కట్టుకో!

---

సూచనలు

[1]ఇశ్రాయేలులోను యూదాలోనువున్న రాజుల్లో ఒకే రకమైన పేరుగల రాజులెందరో ఉన్నారు: యోవాషు (యెహోయాషు). [2]మీరు చూచిన తిలకించిన ఒక అందాల సూర్యాస్తమయాన్ని శ్రోతలకు వివరించండి. [3]ఎలీషా యొక్క సరైన వయస్సు అతడు మరణించినప్పుడు ఎంతో సరిగ్గా తెలుసుకోవాలంటే అతడు ఏలీయా దగ్గర పని నేర్చుకోడానికి వచ్చినప్పుడు అతడెంత వయస్సులో ఉన్నాడో గ్రహించాలి. [4]మాట అర్థాన్ననుసరించి, "అతని ముఖం మీద" ఏడ్చినారు అని వున్నది. నా NASB బైబిల్లో ఉన్నదాన్నిబట్టి చూస్తే ఆ రాజుయొక్క కన్నీరు ఆ ప్రవక్త ముఖం మీద పడినవి అని అర్థంవస్తుంది. [5]మూల భాషను బట్టిచూస్తే "ఆ బాణాలు నేల[లోకి] కొట్టాలి" అన్న అర్థం వస్తుంది. [6]యరొబాము II (రెండవ యరొబాము) ఆరాము దేశము మీద తన అధికారము స్థిరపరచుకున్నాడు అని అర్థము వస్తుంది (చూడు 2 రాజులు 14:25, 28). [7]G. Rawlinson, "2 Kings," *The Pulpit Commentary*, vol. 5, *1 & 2 Kings*, ed. H. D. M. Spence and Joseph S. Exell (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1950), 265; Josephus *Antiquities* 9.8.6. [8]యింతకుముందు పాఠంలో మోయాబు ఇశ్రాయేలుమీద తిరుగు బాటుచేయుచున్నారు అని చెప్పబడింది (2 రాజులు 3:4, 5). [9]ఈ రెండవ పేరాలో చెప్పబడింది, 2 రాజులు 13:21 మొదటి భాగంలో చెప్పబడిన సంక్షిప్త వివరణలను విశదీకరించే ప్రయత్నంలో వాడబడింది. [10]బహుశ ఈ అద్భుతం *మొదటిది*, నా నమ్మకం ప్రకారం అది *చివరిది* అని కూడ చెప్పాలి, అంటే ఒక మరణించిన వ్యక్తి

ఎముకలు చేయగల *అద్భుతం.* దీన్ని ఆధారంచేసుకొని యిలా పురాతన వస్తువులు ఎలాంటి అద్భుతాలు చేయగలవో అన్న విషయాన్ని [కథోలిక్ సంఘం] వెలుగలోకి తెస్తుంది. (Adam Clarke, *The Holy Bible with a Commentary and Critical Notes*, vol. 2, *Joshua - Esther* [New York: Abingdon Cokesbury Press, n.d.], 525).

[11]Albert Barnes, "Kings," *The Bible Commentary* (Grand Rapids, Mich.: Baker Book House, 1953), 264; quoted in James Burton Coffman and Thelma B. Coffman, *Commentary on Second Kings*, James Burton Coffman Commentaries, The Historical Books, vol. 6 (Abilene, Tex.: A.C.U. Press, 1992), 171. [12]Quoted in George W. Truett, *The Prophet's Mantle* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1948), 19. [13]Ibid. [14]Dale Hartman, sermon preached at the Eastside church of Christ, Midwest City, Oklahoma, 21 December 2003.